సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
RNI APTEL / 2018/76380
# సీమకిరణం
SK1 one NEWS HD
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 07 సంచిక : 355 | పేజీలు : 08, వెల రూ. 2 రూ/ | సోమవారం 09-03-2026

గల్ఫ్ దేశాలపై ఇరాన్ భీకర దాడులు...
## కువైట్, సౌదీలలో ఉద్రిక్తత


2లో

కువైట్ ఎయిర్‌పోర్ట్ ఇంధన ట్యాంకులే లక్ష్యంగా ఇరాన్ డ్రోన్ దాడులు

సౌదీలోని రియాద్, ఎయిర్ బేస్‌లపైకి దూసుకొచ్చిన క్షిపణులు

యుద్ధం మొదలైనప్పటి నుంచి 1300కు పైగా డ్రోన్లను ప్రయోగించిన ఇరాన్

బెంగాల్ యువతకు దీదీ బంపర్ ఆఫర్ 10వ తరగతి పాస్
## అయితే చాలు.. నెలకు రూ.1,500 భృతి!


2లో

పశ్చిమ బెంగాల్‌లో 'యువశక్తి' పథకాన్ని ప్రకటించిన మమతా బెనర్జీ

2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా టీఎంసీ వ్యూహం

తమిళనాడులో పొత్తుల రాజకీయం..
## విజయ్ పార్టీకి ఎన్డీయే ఆహ్వానం


2లో

ఎన్డీయే కూటమిలోకి విజయ్ పార్టీ రావాలని బీజేపీ పిలుపు

డీఎంకే వ్యతిరేక ఓట్లు చీలకుండా కలిసి రావాలని సూచన

స్టాలిన్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందన్న బీజేపీ



2లో

## మహిళా సాధికారతే లక్ష్యం మహిళా దినోత్సవం వేళ సీఎం చంద్రబాబు సందేశం

- తెలుగింటి ఆడపడుచులకు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు
- మహిళా సాధికారతే లక్ష్యంగా తల్లికి వందనం, ఉచిత బస్సు, దీపం-2 పథకాల అమలు
- మెగా డీఎస్సీ ద్వారా 7955 మంది, పోలీసు శాఖలో 993 మంది మహిళలకు ఉద్యోగాలు
- 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే సర్కార్ లక్ష్యం
- మహిళల ఆరోగ్య రక్షణ కోసం ఉచితంగా సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ పంపిణీ

## మహిళాభివృద్ధి కోసం 'స్వయం' బ్రాండ్...
# నేనే అంబాసిడర్‌గా ఉంటా
### 2019-24 మధ్య కాలంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది

- అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- అమరావతిలో కార్యక్రమం
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు
- ప్రధాని మోదీ, పవన్ కల్యాణ్‌తో కలిసి మహిళల అభ్యున్నతికి కృషి చేస్తామని ప్రకటన
- డ్వాక్రా సంఘాలకు పూర్వ వైభవం తీసుకువస్తామని హామీ



అమరావతి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అమరావతిలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. సభకు భారీగా తరలివచ్చిన మహిళలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. తాను, ప్రధాని నరేంద్ర మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ముగ్గురం కలిసి మహిళల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. సృష్టికి మూలం మహిళ అని, మిగతా.. 2లో

ఆకాశంలో సగం కాదు...
## నింగీ నేలా మీరే
మహిళలకు నారా లోకేశ్ శుభాకాంక్షలు


2లో

- మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన నారా లోకేశ్
- ఎన్టీఆర్ ఆస్తిహక్కు కల్పిస్తే చంద్రబాబు పొదుపు సంఘాలు తెచ్చారని వెల్లడి
- పిల్లల్లో నైతిక విలువలు పెంచేలా చాగంటి కోటేశ్వరరావు నియామకం
- ఆడపిల్లలా ఏడవొద్దు.. గాజులు తొడుక్కోలేదు వంటి మాటలు మాట్లాడటం తప్పే
- సినిమాల్లో మహిళలను కించపరిచేలా ఉంటే ఊరుకోనని హెచ్చరిక

## కొత్త హంగులతో తెలంగాణ శాసన మండలి భవనం ప్రారంభం

తెలంగాణ శాసన మండలి నూతన భవనాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

అసెంబ్లీ ప్రాంగణంలోని పాత అసెంబ్లీ బిల్డింగ్‌లో ఇకపై మండలి సమావేశాలు

రూ.30 కోట్లతో పాత భవనాన్ని ఆధునీకరించిన ప్రభుత్వం

ఈసారి బడ్జెట్ సమావేశాలు ఈ కొత్త భవనంలోనే నిర్వహణ

ఒకే ప్రాంగణంలో ఉభయ సభలు ఉండేలా రేవంత్ సర్కార్ నిర్ణయం




హైదరాబాద్: తెలంగాణ శాసనసభ ప్రాంగణంలోని చారిత్రక పాత అసెంబ్లీ భవనం ఇకపై శాసన మండలి (లెజిస్లేటివ్ కౌన్సిల్)గా సేవలు అందించనుంది. అత్యాధునిక హంగులతో ఆధునీకరించిన ఈ భవనాన్ని ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మిగతా.. 2లో

ఆ 160 మంది బాలికల మృతికి
## ఇరాన్ ఆయుధాలే కారణం

ఇరాన్ పాఠశాలపై జరిగిన దాడిని ఖండించిన అమెరికా అధ్యక్షుడు

ప్రమాదానికి ఇరాన్ నాణ్యత లేని ఆయుధాలే కారణమని విశ్లేషణ

యుద్ధంలో సంపూర్ణ విజయం సాధిస్తున్నామని ట్రంప్ ప్రకటన

ఇరాన్ క్షిపణి వ్యవస్థ, నౌకాదళం ధ్వంసమైనట్లు వెల్లడి

చర్చలకు సిద్ధమే కానీ ఇరాన్ వైఖరి మారాలన్న అమెరికా ఎన్వాయ్



ఢిల్లీ: ఇరాన్‌లోని ఓ ప్రాథమిక పాఠశాలపై జరిగిన ఘోర బాంబు దాడిలో 160 మంది మరణించిన ఘటనపై అంతర్జాతీయంగా ఆందోళన వ్యక్తమవుతోంది. అయితే, ఈ దాడితో అమెరికాకు ఎలాంటి సంబంధం లేదని అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తేల్చిచెప్పారు. ఆయన ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో మయామికి మిగతా.. 2లో

## రాష్ట్రపతి పదవికి అత్యున్నత గౌరవం దక్కాలి...

ద్రౌపది ముర్ము ఆవేదన ఆందోళన కలిగించింది

భారత రాష్ట్రపతి పదవి అనేది దేశంలోనే అత్యున్నత రాజ్యాంగ పదవి

రాష్ట్రపతి పర్యటన అంటే ఎంతో హుందాగా, పకడ్బందీగా జరగాలి

రాష్ట్రపతి పర్యటనలో ప్రొటోకాల్, మర్యాదలకు భంగం వాటిల్లడం సరికాదు

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్




అమరావతి: భారత రాష్ట్రపతి పదవి అనేది దేశంలోనే అత్యున్నత రాజ్యాంగ పదవి అని, ఆ పదవికి, ఆ వ్యవస్థకు ఎల్లప్పుడూ అత్యున్నత గౌరవం దక్కాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. రాష్ట్రపతి పర్యటన అంటే ఎంతో హుందాగా, పకడ్బందీగా జరగాలని, మిగతా.. 2లో

## చిరంజీవి తదితరులకు అభినందనలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి


2లో

- ఎన్టీఆర్ జాతీయ సినీ పురస్కారానికి మెగాస్టార్ చిరంజీవి ఎంపిక
- పైడి జయరాజ్ అవార్డుకు ఎంపికైన లోకనాయకుడు కమల్ హాసన్
- అక్కినేని నాగేశ్వరరావు ఫిల్మ్ అవార్డుకు నటి జయసుధ ఎంపిక
- దర్శకుడు సింగీతం, నిర్మాత అశ్వినీదత్‌లకు దక్కిన పురస్కారాలు




ఏ ఇంట్లో పుట్టినా మహిళలపై
## వివక్ష జరుగుతుంది...
### తండ్రి, అన్న అంతా మహిళలను తక్కువ చేసేవారే

కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్: ఇప్పటికీ మహిళలు వివక్ష ఎదుర్కొంటూనే ఉన్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఏ ఇంట్లో పుట్టినా మహిళలపై వివక్ష జరుగుతుంది...భర్త, తండ్రి, అన్న అంతా మహిళలను తక్కువ చేసేవారే అని అన్నారు. మగవాళ్లు ఉంటేనే మహిళలు ముందుకు వెళ్తారనడం దారుణమన్నారు.వయసుతో సంబంధం లేకుండా మహిళలంతా రాజకీయాల్లోకి రావాలి అని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. ఏ ఇంట్లో పుట్టినా మహిళలపై వివక్ష జరుగుతుంది తండ్రి అన్న అంతా మహిళలను తక్కువ చేసేవారే కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు 'మహిళ దినోత్సవం రోజే కాదు.. ప్రతి రోజు మహిళలను గౌరవించేలా పరిస్థితులు మారాలి. ప్రొ.జయశంకర్, మాజీ సీఎం కేసీఆర్ లాంటి వాళ్లు ఈ నేలపై నడిచారంటే అందుకు వాళ్ల తల్లులే కారణం'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. 2లో

## త్వరలోనే తెలంగాణలో
# ఉచిత స్కూటీలు
### విద్యార్థినులకు ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీల పంపిణీ

- 2026 డిసెంబర్ నాటికి హైదరాబాద్‌లో 100 శాతం ఎలక్ట్రిక్ బస్సులు
- నగరంలోని డీజిల్ బస్సులు జిల్లాలకు తరలింపు
- ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుపై జీరో ట్యాక్స్ విధానం
- ప్రజాభవన్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



హైదరాబాద్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని విద్యార్థినులకు తీపి కబురు అందించారు. చదువుకునే ఆడబిడ్డల ప్రయాణ కష్టాలను మిగతా.. 2లో

# నూతన శిఖర ప్రారంభం

కలశ ప్రతిష్ఠ, సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్ఠ



**వెల్దుర్తి, మార్చి 07, (సీమకిరణం న్యూస్) :** కర్నూలు జిల్లా వెల్దుర్తి నేషనల్ హైవే 44 సమీపాన వెలిసిన శ్రీ భువన గాయత్రి మాత ఆలయంలో నూతన శిఖర ప్రారంభం కలశ ప్రతిష్ట సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం పీఠాధిపతి బాలకృష్ణ ఆచారి స్వామి మరియూ భువన గాయత్రి ఫౌండేషన్ సభ్యులు జూలకంటి రఘునాథ్ రెడ్డి, హరి సింహనాయుడు ,లక్ష్మీ సరోజ, ఐరన్ షాప్ రాము, రమణాచలం, హరినాథ్ ఆచారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూల్ లలిత పీఠాధిపతులు సుబ్రహ్మణ్యం స్వామి, శివ జీవైక్య మఠాధిపతి ఎల్లప్ప స్వామి,డోన్ కదిరప్ప స్వామి, జూటూరు రమనంద స్వామి, పద్మనాందా స్వామి,వెల్దుర్తి హనుమాన్ జంక్షన్ అభయాంజనేయ స్వామి నిర్వాహకులు రామాంజనేయులు స్వామి, బొమ్మిరెడ్డి పల్లె భీమాలింగేశ్వర ఆలయ నిర్వహకులు లక్ష్మీరెడ్డి, శ్రీమతి స్వయం ప్రభ, చక్రపాణి రెడ్డి, నార్లపురం రామాంజనేయులు, వివిధ ప్రాంతాల భక్తులు తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా హాజరైన పీఠాధిపతులను శ్రీ భువన గాయత్రీ ఫౌండేషన్ తరపున శాలువా పూలమాలతో వారిని ఘనంగా సన్మానించారు. వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

# 30 కుటుంబాల టీడీపీలోకి చేరిక









**డోన్ టౌన్, ఫిబ్రవరి 08,(సీమ కిరణం న్యూస్):** డోన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం తెలుగుదేశం పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. మార్కెట్ యార్డ్ చైర్మన్ నారాయణ మూర్తి ఆధ్వర్యంలో ప్యాపిలి మండలం నేరేడుచర్ల గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు, రాచర్ల రామచంద్ర రెడ్డి తదితరులతో కలిసి సుమారు 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి కొత్తగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఘనంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై ప్రజలు పెద్ద సంఖ్యలో టీడీపీలో చేరుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కర్నూలు ఇండియన్ బ్యాంకు

# మేనేజర్ కు ఉత్తమ సేవ పురస్కారం

పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకున్న కర్నూలు ఇండియన్ బ్యాంకు మేనేజర్ శృతిరెడ్డి







**వెల్దుర్తి, మార్చి 08, (సీమకిరణం న్యూస్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కర్నూలు జిల్లా కేంద్రం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో కర్నూలు ఇండియన్ బ్యాంకు మేనేజర్ శృతిరెడ్డి కు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేనేజర్ శృతిరెడ్డి మహిళా శక్తికి నిదర్శనంగా,మహిళల అభ్యున్నతికి పాటుపడి విశేష కృషి చేశారన్నారు. మీ ప్రతిభ పట్టుదల, కృషి ఎంతో మంది మహిళలకు ఆదర్శం అవ్వాలన్నారు. ఆమెకు ఎమ్మెల్యే, కలెక్టర్ ఆధ్వర్యంలో శాలువ, ప్రశంస పత్రంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యస్.బోయినపల్లి గ్రామసర్పంచ్ నర్సింగ్ శివజ్యోతి,జిల్లా మహిళా అధికారులు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళగా పుట్టినందుకు మనం గర్వపడాలి








పిల్లల చదువు చాలా ముఖ్యం, వారిని విద్యావంతులను చేయండి.

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.

**కర్నూలు ప్రతినిధి మార్చి 08 (సీమకిరణం న్యూస్) :** మహిళగా పుట్టినందుకు మనమందరం గర్వపడాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మహిళల నుద్దేశించి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా ఈ వేదికపై ఉండటానికి కారణమైన తన తల్లికి మరియు అక్కడే ఉన్న మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని, గత 8 నెలల్లో 83 బాల్య వివాహాలను ఆపామని కలెక్టర్ తెలిపారు. ఒక మహిళ చదువుకుంటే ఆ కుటుంబమంతా బాగుంటుందని, మహిళలకు ఉన్న శక్తి అపారమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి బిడ్డకు తల్లే మొదటి దైవమని, ఆడపిల్లలను బాగా చదివించి, వారు తమ కాళ్ల మీద తాము నిలబడే వరకు పెళ్లిళ్లు చేయవద్దని కలెక్టర్ తల్లులకు తెలిపారు. అదే విధంగా కొడుకులకు ఆడపిల్లలను గౌరవించడం నేర్పించాలని కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు ఏ విధంగా అండగా నిలుస్తుందో వివరించారు. ఎస్ ఎచ్ జి బ్యాంక్ లింకేజ్ కింద సుమారు 1,30,000 మంది మహిళలకు 1200 కోట్ల రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. స్త్రీ నిధి కింద 25,341 మంది మహిళలకు 195 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించారన్నారు. ఉన్నతి మరియు ఉ్రావీ అజయ్ కింద 208 స్వయం సహాయక బృందాలకు 176 కోట్ల రూపాయల మద్దతు లభించిందన్నారు. ఉన్నతి పథకం కింద 1698 మంది మహిళలకు 8.5 కోట్ల రూపాయల సాయం అందిందన్నారు. ఇతర పథకాలైన సిఐఎఫ్ , విజిఎఫ్,వి ఆర్ ఎఫ్ మరియు పిఎంఇజిపి వంటి వివిధ పథకాల ద్వారా వేలాది మంది మహిళలకు కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయన్నారు. మెప్మా (మెప్మా ) కి సంబంధించి 4502 స్వయం సహాయక బృంద సభ్యులకు 613 కోట్ల రూపాయలతో ప్రభుత్వం తోడ్పాటునందిస్తోందన్నారు. పిఎంఎఫ్ఎంఇ పథకం కింద మహిళా యూనిట్ల సంఖ్యను పెంచాలని, తద్వారా ఎక్కువ మంది మహిళలు ప్రయోజనం పొందేలా చూడాలని కలెక్టర్ ఎల్ డి ఎం ను ఆదేశించారు. మొత్తం మీద సుమారు 1,62,782 మంది మహిళలకు 2200 కోట్ల రూపాయల ఆర్థిక సహాయంతో ప్రభుత్వం అండగా నిలుస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. వసతి గృహాలు కావాలని కోరుతున్నారని ఇప్పటికే చాలా వరకు సోషల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, మైనారిటీ హాస్టళు ఉన్నాయని, అయినప్పటికీ సోషల్ వెల్ఫేర్ 7 హాస్టళ్లు, బిసి వెల్ఫేర్ లో 4 హాస్టళ్లు, అలాగే కేజీబీవీ కింద 12 కొత్త హాస్టళ్లు కావాలని ప్రభుత్వాని కోరడం జరిగిందన్నారు. ఇదే కాకుండా సీజనల్ హాస్టళు కూడా మనం ఈ సంవత్సరం 78 ఓపెన్ చేసుకున్నామని ఇందులో 4,000 మంది పిల్లల్ని మనం చదివించడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు పనుల కోసం వలస వెళ్లేటప్పుడు పిల్లలను కూడా వెంట తీసుకెళ్లడం వల్ల వారి చదువు ఆగిపోతుందని, వారికి సీజనల్ హాస్టళ్లలో ఉంచి చదివించాలని కలెక్టర్ కోరారు. ముఖ్యంగా ఈ జిల్లాలో కేవలం 57% అక్షరాస్యత మాత్రమే ఉందని, అక్షరాస్యత ను ఇంప్రూవ్ చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం 'అక్షరాంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. ఇందులో మిగతా అన్ని జిల్లాలు కలిపి దాదాపు 18-19 లక్షల మంది రిజిస్టర్ అయితే, మన జిల్లా ఒక్కటే 1,61,000 మంది మహిళలను, వృద్ధులను ఆ ప్రోగ్రామ్ లో చేర్చిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 2 నెలల పాటు చదువు నేర్చుకున్నారన్నారు. వారికి ప్రీ-ఫైనల్ టెస్ట్ కూడా ఇటీవలే జరిగిందన్నారు. అందులో 94% మంది పాస్ అయ్యారన్నారు. దీనివల్ల మన జిల్లా అక్షరాస్యత శాతం పెరుగుతుందని ఆశిస్తున్నాను అన్నారు. ఓర్వకల్లులో అనేక పరిశ్రమలు వస్తున్నాయని, దీనివల్ల భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు ఇంకా పెరిగే అవకాశం ఉందన్నారు. కాబట్టి దయచేసి ప్రతి ఒక్కరు మీ పిల్లల్ని చదివించాలని కలెక్టర్ కోరారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ స్త్రీ లేనిదే సృష్టి లేదు, జీవం లేదు, స్త్రీ లేని ప్రపంచాన్ని మనం ఊహించుకోవడం కూడా చాలా కష్టం అన్నారు. ఎప్పుడైతే స్త్రీని గౌరవిస్తారో, అటువంటి సమాజమే అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యంగా మన సంప్రదాయంలో స్త్రీలు ఎక్కడ గౌరవించబడతారో అక్కడ దేవతలు ఉంటారని మనం ఎప్పటి నుంచో చూస్తున్నాం అన్నారు. అటువంటి స్త్రీ పట్టుదల, ఓర్పు, సహనం మరియు త్యాగాలను మనం ఎప్పుడూ మరువకూడదన్నారు. ప్రతి మగవాని విజయం వెనుక ఒక స్త్రీ ఉంటుందనేది ఎంత సత్యమో, ఈరోజు స్త్రీలు అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉండటం కూడా అంతే నిజం అన్నారు. రాజకీయాల్లో గ్రామ స్థాయి వార్డు సభ్యుల నుండి పార్లమెంటు స్థాయి వరకు మహిళలు రాణిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 1995లో పొదుపు ఉద్యమాన్ని (డ్వాక్రా - డి డబ్ల్యూ సి ఆర్ ఏ ) ప్రారంభించారన్నారు. ప్రతిరోజూ రూపాయి, నెలకు 30 రూపాయలు పొదుపు చేస్తూ ఆర్థికంగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారన్నారు. దీనివల్ల కుటుంబ బాధ్యతల్లో భర్త సంపాదనతో పాటు మహిళలు కూడా తోడ్పడే అవకాశం కలిగిందన్నారు. ఓర్వకల్లు మండలం డ్వాక్రా సంఘాల ద్వారా అంతర్జాతీయ స్థాయిలో అవార్డును గెలుచుకోవడం చాలా గర్వకారణం అన్నారు. ఒకప్పుడు నెలకు 30 రూపాయలు పొదుపు చేసిన మహిళలు, ఈరోజు 1000 రూపాయల వరకు పొదుపు చేసే స్థాయికి ఎదిగారన్నారు. వారు వ్యాపారాలు చేస్తూ తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తూ మంచి పొజిషన్‌లో ఉంచారన్నారు. మన ప్రభుత్వం మహిళల విద్య, ఆరోగ్యం మరియు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందన్నారు. ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్తగా (ఇంట్రెప్రెనేర్ ) ఎదగాలన్నదే ముఖ్యమంత్రి ఆశయం అన్నారు. ఓర్వకల్లు మండలంలో ఎం ఎస్ ఎం ఇ (సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు) ద్వారా మహిళలకు ఉపాధి కల్పించేందుకు 'దిలీప్' అనే సంస్థ ముందుకు వచ్చిందన్నారు. ఈ సంస్థ మహిళలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, రుణాలు మరియు వ్యాపార సలహాలను అందిస్తుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ, సమాజంలో ఇంకా బాల్య వివాహాలు, అత్యాచారాలు మరియు ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయని, వీటిని అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ గతంతో పోలిస్తే ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లోనూ అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. మహిళలు ముఖ్యమంత్రులుగా , ప్రధానమంత్రులుగా , మరియు రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టి దేశాన్ని నడిపించారన్నారు. విద్యా రంగంలో గొప్ప డాక్టర్లుగా, సైంటిస్టులుగా, చీఫ్ సెక్రటరీలుగా అత్యున్నత పదవులను అధిరోహించారన్నారు. మహిళలు క్రమశిక్షణతో కష్టపడి ఏ రంగంలోనైనా రాణించగలరని నిరూపితమైందన్నారు. ఇటీవల వచ్చిన యుపిఎస్సి ఫలితాల్లో కూడా టాప్ ర్యాంకర్లలో మహిళలే ఎక్కువగా ఉండటం దీనికి నిదర్శనం అన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం వల్ల దేశం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. టీడీపీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ పట్టుదల, ఓర్పు, సహనం మరియు త్యాగాలను మనం ఎప్పుడూ మరువకూడదన్నారు. ప్రతి మగవాని విజయం వెనుక ఒక స్త్రీ ఉంటుందనేది ఎంత సత్యమో, ఈ రోజు స్త్రీలు అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉండటం కూడా అంతే నిజం అన్నారు. రాజకీయాల్లో గ్రామ స్థాయి వార్డు సభ్యుల నుండి పార్లమెంటు స్థాయి వరకు మహిళలు రాణిస్తున్నారన్నారు. అనంతరం డి.ఆర్.డి.ఏ, మెప్మా ద్వారా వివిధ పథకాల కింద లబ్ధిదారులైన దాదాపు లక్షా అరవై రెండు వేల మందికి 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 2,201 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్ రూపంలో అందించారు. డిఆర్డిఏ, మెప్మా మహిళా పారిశ్రామికవేత్తలు, మహిళా అధికారులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ జిల్లా అధ్యక్షురాలు కృష్ణమ్మ, డి ఆర్ ఓ సి. వెంకట నారాయణమ్మ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ సావిత్రి , వడ్డెర సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు చంద్రిక , వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సంజీవ లక్ష్మీ , బొందిల్ల కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, ఓర్వకల్లు పొదుపు ఐక్య సంఘం అధినేత విజయ భారతి, డి ఆర్ డి ఏ పిడి రమణారెడ్డి, జిల్లా అధికారులు, పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి





ప్రాంగణం, హెలిప్యాడ్, భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి మార్చి 08 (సీమకిరణం న్యూస్) :** డోన్ మండలం కొత్త బురుజు గ్రామంలో ఈ నెల 9వ తేదీన జరగనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ఆదివారం క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించారు. పర్యటన సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమం విజయవంతంగా జరిగేలా చేపడుతున్న ఏర్పాట్లను ఆమె వివిధ కోణాల్లో సమీక్షిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు.

**సభా ప్రాంగణం ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి:**

కార్యక్రమం నిర్వహించనున్న సభా ప్రాంగణాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి విస్తీర్ణం, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, తాగునీటి సదుపాయం, పారిశుధ్య నిర్వహణ, నీడ కోసం షెడ్లు ఏర్పాటు వంటి అంశాలను పరిశీలించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరయ్యే రైతులు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**హెలిప్యాడ్ పనుల పరిశీలన:**

ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగేందుకు ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా హెలిప్యాడ్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. హెలిప్యాడ్ వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు ఫైర్ సేఫ్టీ చర్యలు, అత్యవసర పరిస్థితులకు అంబులెన్స్ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

**రవాణా, ట్రాఫిక్ నిర్వహణపై సూచనలు:**

కార్యక్రమం జరిగే ప్రదేశానికి చేరుకునే రహదారులను మరమ్మతులు చేసి రవాణా సౌకర్యాలను మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ముందస్తు ప్రణాళిక రూపొందించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలి:**

కార్యక్రమానికి విచ్చేసే ప్రజలకు తాగునీరు, పార్కింగ్ స్థలాలు, శానిటేషన్ సదుపాయాలు, వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మహిళలు, వృద్ధులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**రైతులతో ఆత్మీయంగా ముచ్చటించిన కలెక్టర్:**

ఈ సందర్భంగా రైతులతో జిల్లా కలెక్టర్ ఆత్మీయంగా ముచ్చటించి వారి సమస్యలు, సూచనలు తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల అమలుపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయానికి సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**ఉన్నతాధికారుల సమీక్ష:**

ఈ పరిశీలనలో రాష్ట్ర భూసర్వే మరియు భూవ్యవస్థాపన శాఖ చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ మరియు స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీమతి జి. జయలక్ష్మి, అదనపు చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ శ్రీ జె. వెంకట మురళి పాల్గొని కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులు చేపడుతున్న చర్యలపై వివరాలు తెలుసుకుని అవసరమైన సూచనలు చేశారు.

**సమన్వయంతో పని చేయాలి:**

ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావాలంటే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమానికి సంబంధించిన ప్రతి అంశాన్ని ముందుగానే సమగ్రంగా ప్రణాళిక రూపొందించి ఎలాంటి లోపాలు లేకుండా అమలు చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను కచ్చితంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, పోలీసు మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మీరు సెకండ్ హ్యాండ్ కారు కొంటున్నారా? ముందుగా ఇవి తెలుసుకోండి.. లేదంటే నష్టపోతారు!



వాహనం చరిత్రను గురించి కూడా తెలుసుకోవడం చాలా ముఖ్యం. ప్రమాద రికార్డులు, బీమా క్లెయిమ్‌లు, యాజమాన్య సమాచారం వాహనం ఏదైనా పెద్ద నష్టాన్ని చవిచూసిందో లేదో వెల్లడిస్తుంది. ఏదైనా నిర్ణయాలు తీసుకునే ముందు ఎల్లప్పుడూ ముందుగా వాహహనం, దాని.. 2026లో ఉపయోగించిన కారు కొనడం తెలివైన నిర్ణయం కావచ్చు. కానీ మీరు దానిని కొనుగోలు చేసే ముందు పరిగణించవలసిన అనేక విషయాలు ఉన్నాయి. అందుకే ఉపయోగించిన కారు కొనడానికి ముందు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం.

**బడ్జెట్ పై శ్రద్ధ వహించండి:**

ఉపయోగించిన కారు కొనాలని ప్లాన్ చేస్తున్నప్పుడు మొదటి అడుగు బడ్జెట్‌ను సెట్ చేయడం. భారతదేశంలో ఇందులో కారు ధర మాత్రమే కాకుండా రీ-రిజిస్ట్రేషన్, బీమా లేదా మైనర్ సర్వీసింగ్ వంటి అదనపు ఖర్చులు కూడా ఉండాలి. కొనుగోలుదారులు తరచుగా సీట్ కవర్లు, ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్‌లు లేదా అల్లాయ్ వీల్స్ వంటి ఉపకరణాలను పట్టించుకోరు. ఇది మొత్తం ఖర్చును పెంచుతుంది. అందుకే బడ్జెట్‌ను కలిగి ఉండటం ముఖ్యం.

**మీ అవసరాలను జాగ్రత్తగా చూసుకోండి:**

ప్రతి కొనుగోలుదారుడి అవసరాలు భిన్నంగా ఉంటాయి. అలాగే వీటిని ముందుగానే గుర్తించడం ఎంపికలను తగ్గించడంలో సహాయపడుతుంది. కారు ప్రధానంగా నగరంలో ప్రయాణించడానికి లేదా సుదీర్ఘమైన రోడ్డు ప్రయాణాలకు ఉపయోగించబడుతుందా అని మీరే ప్రశ్నించుకోండి. మీకు ఏది ముఖ్యమో నిర్ణయించుకోండి. ఇంధన సామర్థ్యం, క్యాబిన్ స్థలం లేదా సౌకర్యం. పెట్రోల్, డీజిల్, జచీ+ లేదా ఎలక్ట్రిక్ ఇంజిన్ మధ్య ఎంచుకోవడం కూడా ఒక ముఖ్యమైన దశ. ట్రాన్స్మిషన్ ఎంపిక -- మాన్యువల్ లేదా ఆటోమేటిక్ -- కూడా పరిగణించాలి. మీరు కారును చూసే ముందు మీ బడ్జెట్, అవసరాలకు తగిన మోడల్‌ను కనుగొనడానికి సమయం కేటాయించండి. పునఃవిక్రయ విలువను తనిఖీ చేయండి. అలాగే నిర్దిష్ట మోడల్‌లతో సాధారణ సమస్యలను అర్థం చేసుకోండి. నిర్వహణ ఖర్చులు చాలా ముఖ్యమైనవి. అందుకే భారతదేశంలో విడిభాగాల లభ్యత, ధరలు చాలా ముఖ్యమైనవి. మీరు చెల్లించాల్సిన దాని గురించి ఖచ్చితమైన అంచనాను పొందడానికి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, స్థానిక డీలర్ల నుండి ధరలను సరిపోల్చండి. ఇలా తెలుసుకోవడం వల్ల మీరు డబ్బును ఆదా చేసుకోవచ్చు. లేకుంటే తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది.

**టెస్ట్ డ్రైవ్ తీసుకోండి:**

ఆన్‌లైన్ ఫోటోలు తప్పుదారి పట్టించేవిగా అనిపించవచ్చు. అందుకే వాహనాన్ని మీరే తనిఖీ చేసుకోండి. తుప్పు, డెంట్లు, రంగు మారడం, టైర్ అరిగిపోవడం కోసం తనిఖీ చేయండి. అన్ని డోర్స్, విండోలు, లైట్లు, డాష్‌బోర్డ్ పరికరాలు సరిగ్గా పనిచేస్తున్నాయని నిర్ధారించుకోండి. ఇంజిన్, బ్రేక్‌లు, సస్పెన్షన్‌ను తనిఖీ చేయడానికి విశ్వసనీయ మెకానిక్‌ను నియమించుకోండి. మీరు సంతృప్తి చెందిన తర్వాత, కనీసం 5-10 కిలోమీటర్ల టెస్ట్ డ్రైవ్ తీసుకోండి. క్లచ్, గేర్, స్టీరింగ్, సస్పెన్షన్‌ను పూర్తిగా తనిఖీ చేయండి.

**వాహన చరిత్రను తనిఖీ చేయండి:**

అలాగే వాహనం చరిత్రను గురించి కూడా తెలుసుకోవడం చాలా ముఖ్యం. ప్రమాద రికార్డులు, బీమా క్లెయిమ్‌లు, యాజమాన్య సమాచారం వాహనం ఏదైనా పెద్ద నష్టాన్ని చవిచూసిందో లేదో వెల్లడిస్తుంది. ఏదైనా నిర్ణయాలు తీసుకునే ముందు ఎల్లప్పుడూ ముందుగా వాహహనం, దాని యజమాని గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. మీకు కార్ల గురించి పెద్దగా అనుభవం లేకుంటే మెకానిక్, అనుభవం ఉన్న ఇతరులను తీసుకెళ్లి ఓసారి చెక్ చేసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

**మార్కెట్ విలువ, ధరను తనిఖీ చేయండి:**

మీరు పరిశీలిస్తున్న మోడల్‌కు సరైన ధరను కనుగొనడం చాలా ముఖ్యం. ప్రస్తుత ధరను తెలుసుకోవడానికి ఆన్‌లైన్ వాల్యుయేషన్ సాధనాలను ఉపయోగించండి లేదా మీ నగరంలోని ఆస్తులను సరిపోల్చండి. చాలా ఆకర్షణీయంగా అనిపించే డీల్‌ల పట్ల జాగ్రత్తగా ఉండండి. వాటిలో తరచుగా దాగి ఉన్న లోపాలు ఉంటాయి.

# ఇన్వెస్టర్లకు రక్తకన్నీరు.. నిండా ముంచిన చమురు.. 6 గంటల్లో దాదాపు ?3 లక్షల కోట్లు ఆవిరి..!




యుద్ధం జరుగుతోంది సరే, మరి దాని ఇంపాక్ట్ ఏంటి? స్టాక్‌మార్కెట్లు పేకమేడల్లా పడిపోతున్నాయి, క్రూడాయిల్ ధరలు కుతకుత అంటున్నాయి. అమెరికా, ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం, మధ్యప్రాచ్యంలో గందరగోళం మధ్య, భారత స్టాక్ మార్కెట్ కుదేలైంది. వారంలో చివరి ట్రేడింగ్ రోజు శుక్రవారం (మార్చి 06) గణనీయమైన క్షీణతను నమోదు చేసింది. యుద్ధం జరుగుతోంది సరే, మరి దాని ఇంపాక్ట్ ఏంటి? స్టాక్‌మార్కెట్లు పేకమేడల్లా పడిపోతున్నాయి, క్రూడాయిల్ ధరలు కుతకుత అంటున్నాయి. అమెరికా, ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం, మధ్యప్రాచ్యంలో గందరగోళం మధ్య, భారత స్టాక్ మార్కెట్ కుదేలైంది. వారంలో చివరి ట్రేడింగ్ రోజు శుక్రవారం (మార్చి 06) గణనీయమైన క్షీణతను నమోదు చేసింది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి భయం భారత స్టాక్‌మార్కెట్‌లో బ్లడ్‌బాత్ క్రియేట్ చేశాయి. ఇటు సెన్సెక్స్..అటు నిఫ్టీ భారీగా నష్టపోవడంతో ఇన్వెస్టర్లు కుదేలయ్యారు. బిఎస్ఇ సెన్సెక్స్ 1,097 పాయింట్లు (1.37%) తగ్గి 78,918.90 వద్ద ముగియగా, ఎన్ఎస్ఇ నిఫ్టీ 50 కూడా 315.45 పాయింట్లు (1.27%) తగ్గి 24,450.45 వద్ద ముగిసింది. పెట్టుబడిదారులు మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో దాదాపు రూ. 3 లక్షల కోట్లు కోల్పోయారు. ఈ తగ్గుదలకు ప్రధాన కారణాలు ముడి చమురు ధరలు పెరగడం, విదేశీ మార్కెట్ల నుండి బలహీనమైన సంకేతాలు, పెట్టుబడిదారులు భారీగా లాభాల బుకింగ్ చేయడం అని భావిస్తున్నారు. గత వారాంతంలో, అమెరికా, ఇజ్రాయెల్ -- ఇరాన్‌పై దాడులు ప్రారంభించాయి. ఇరాన్ సుప్రీం నాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీ మరణించారు. ఇరాన్ గల్ఫ్ దేశాలపై దాడులతో ప్రతీకారం తీర్చుకుంటోంది. హోర్ముజ్ జలసంధి ద్వారా చమురు సరఫరాలకు అంతరాయం కలిగించింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరగడంతో ముడి చమురు ధరలు బ్యారెల్‌కు ₹80 కంటే ఎక్కువగా పెరిగాయి. అయితే, శుక్రవారం ఉదయం ఫ్యూచర్స్ ట్రేడ్‌లో బ్రెంట్ ముడి చమురు బ్యారెల్‌కు 2.4% తగ్గి ₹83.21కి చేరుకుంది. ఔ× ముడి చమురు బ్యారెల్‌కు 3% తగ్గి ₹78.54 వద్ద ట్రేడవుతోంది. ఇరాన్ యుద్ధం, చమురు ధరలు పెరగడం వల్ల ఈ వారం ఖూ స్టాక్ మార్కెట్లు సైతం కుప్పకూలిపోయాయి. దీని తరువాత, శుక్రవారం ఖూ ఫ్యూచర్స్ చాలావరకు స్థిరంగా ఉన్నాయి. డౌ జోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్‌తో అనుసంధానించిన ఫ్యూచర్స్ 103 పాయింట్లు అంటే 0.2% పెరిగాయి. ూఢూ 500 ఫ్యూచర్స్ 0.1% పెరిగాయి. నాస్‌డాక్ 100 ఫ్యూచర్స్ కూడా 0.1% పెరిగాయి.

# ప్రపంచంలో అత్యధిక చమురు నిల్వలు ఉన్న దేశాలు.. టాప్-10లో భారత్ ఏ స్థానం?




మిడిల్ ఈస్ట్ దేశాలు ప్రపంచ చమురు మార్కెట్‌లో ఇప్పటికీ కీలక పాత్ర పోషిస్తున్నాయి. ముఖ్యంగా సౌదీ అరేబియా, ఇరాన్, ఇరాక్, యూఏఈ, కువైట్ వంటి దేశాలు ప్రపంచ ఎనర్జీ సరఫరాలో ప్రధాన పాత్రలో కొనసాగుతున్నాయి. అదే సమయంలో రష్యా.. మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచ చమురు మార్కెట్‌లో ఆందోళనలను పెంచుతున్నాయి. ముఖ్యంగా ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ దేశాల మధ్య పెరుగుతున్న సైనిక చలనం ప్రపంచ ఎనర్జీ సరఫరాపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం ఎక్కువగా చర్చ జరుగుతున్న అంశం హోర్ముజ్ సముద్ర సన్నని మార్గం (హోర్ముజ్ జలసంధి). ఇది ప్రపంచంలో అత్యంత కీలకమైన సముద్ర చమురు మార్గాల్లో ఒకటిగా గుర్తించారు. గల్ఫ్ దేశాల నుంచి ఎగుమతి అయ్యే ముడి చమురు పెద్ద భాగం ఈ మార్గం ద్వారానే ప్రపంచంలోని వివిధ దేశాలకు చేరుతుంది. ప్రపంచ చమురు సరఫరాలో సుమారు 20 నుంచి 30 శాతం వరకు ఈ సముద్ర మార్గం ద్వారా రవాణా అవుతుందని అంచనా. ఈ పరిస్థితుల్లో ప్రపంచంలో ఏ దేశాల వద్ద అత్యధిక చమురు నిల్వలు ఉన్నాయనే ప్రశ్న మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

**ప్రపంచంలో చమురు డిమాండ్ ఎంత?**

ఓపెక్ నివేదిక ప్రకారం..2024లో ప్రపంచ చమురు సగటు డిమాండ్ రోజుకు 103.84 మిలియన్ బ్యారెళ్లకు చేరుకుంది. ఇది గత ఏడాదితో పోలిస్తే రోజుకు 1.49 మిలియన్ బ్యారెళ్ల (సుమారు 1.5%) పెరుగుదలను సూచిస్తుంది. అలాగే 2024 చివరి నాటికి ప్రపంచంలో మొత్తం 1,566,869 మిలియన్ బ్యారెళ్ల ప్రామాణిక ముడి చమురు నిల్వలు ఉన్నాయని నివేదిక పేర్కొంది. ఇది గత ఏడాదితో పోలిస్తే సుమారు 2,340 మిలియన్ బ్యారెళ్ల (0.1%) పెరుగుదలను చూపిస్తుంది.

**ప్రపంచంలో అత్యధిక చమురు నిల్వలు ఉన్న దేశం:**

ప్రపంచంలో అత్యధిక చమురు నిల్వలు కలిగిన దేశంగా వెనిజువేలా మొదటి స్థానంలో ఉంది. అక్కడ సుమారు 303,221 మిలియన్ బ్యారెళ్ల ప్రామాణిక చమురు నిల్వలు ఉన్నాయి. ఇది ప్రపంచ మొత్తం నిల్వల్లో దాదాపు ఐదవ వంతుగా భావిస్తున్నారు. ఇటీవలి సంవత్సరాల్లో వెనిజువేలా అంతర్జాతీయ రాజకీయాల్లో కూడా కీలకంగా మారింది. 2026 ప్రారంభంలో అక్కడి రాజకీయ పరిణామాలు ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి. ఆ సమయంలో జరిగిన ఒక సైనిక చర్యలో అధ్యక్షుడు నికోలాస్ మదూరో అధికారాన్ని కోల్పోయారని వార్తలు వచ్చాయి. ఈ చర్య ద్వారా అమెరికా తన ప్రభావాన్ని బలోపేతం చేసుకోవడంతో పాటు వెనిజువేలాలోని భారీ చమురు వనరులపై ప్రాప్యత సాధించాలనే వ్యూహం ఉందని విశ్లేషకులు పేర్కొన్నారు.

ప్రపంచంలో చమురు నిల్వలు కలిగిన టాప్ 10 దేశాలు

రాంక్ దేశం చమురు నిల్వలు (మిలియన్ బ్యారెళ్లలో)

1. వెనిజులా 303,221 ఎంబి
2. సౌదీ అరేబియా 267,200 ఎంబి
3. ఇరాన్ 208,600 ఎంబి
4. కెనడా 163,440 ఎంబి
5. ఇరాక్ 145,019 ఎంబి
6. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్113,000 ఎంబి
7. కువైట్ 101,500 ఎంబి
8. రష్యా 80,000 ఎంబి
9. బియా 48,363 ఎంబి
10. అమెరికా 45,014 ఎంబి

ఈ జాబితాను పరిశీలిస్తే మిడిల్ ఈస్ట్ దేశాలు ప్రపంచ చమురు మార్కెట్‌లో ఇప్పటికీ కీలక పాత్ర పోషిస్తున్నాయి. ముఖ్యంగా సౌదీ అరేబియా, ఇరాన్, ఇరాక్, యూఏఈ, కువైట్ వంటి దేశాలు ప్రపంచ ఎనర్జీ సరఫరాలో ప్రధాన పాత్రలో కొనసాగుతున్నాయి. అదే సమయంలో రష్యా, అమెరికా కూడా ఈ టాప్-10 జాబితాలో చోటు సంపాదించాయి.

**భారతదేశ స్థానం ఏమిటి?**

చమురు నిల్వల విషయంలో భారత్ ప్రపంచంలోని ప్రధాన దేశాలతో పోలిస్తే చాలా వెనుకబడి ఉంది. ప్రపంచస్థాయిలో భారత్ 22వ స్థానంలో ఉంది. భారతదేశంలో మొత్తం 4,981 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురు నిల్వలు ఉన్నట్లు సమాచారం. ఇది 2023తో పోలిస్తే 132 మిలియన్ బ్యారెళ్ల పెరుగుదల అయినప్పటికీ వెనిజువేలా, సౌదీ అరేబియా, ఇరాన్ వంటి దేశాలతో పోలిస్తే ఇది చాలా తక్కువ.

# మీ పీఎఫ్ ఖాతాలో లక్ష రూపాయలు ఉంటే ఎంత వడ్డీ వస్తుందో తెలుసా? దీన్ని ఎలా లెక్కిస్తారు?

ఉద్యోగులు ఎల్లప్పుడూ ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (EPFO) తీసుకునే నిర్ణయంపై దృష్టి సారిస్తారు. ప్రభుత్వం వారి పీఎఫ్ PF) ఖాతాలపై ఎంత వడ్డీ చెల్లిస్తుంది? ఇంతలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 కోసం ప్రభుత్వం ప్రస్తుత వడ్డీ రేటును తగ్గించలేదు.. ఉద్యోగులు ఎల్లప్పుడూ ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈూఫీూ) తీసుకునే నిర్ణయంపై దృష్టి సారిస్తారు. ప్రభుత్వం వారి పీఎఫ్ (PF) ఖాతాలపై ఎంత వడ్డీ చెల్లిస్తుంది? ఇంతలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 కోసం ప్రభుత్వం ప్రస్తుత వడ్డీ రేటును తగ్గించలేదు. దానిని 8.25% వద్ద కొనసాగిస్తోంది. దేశంలో 6 కోట్లకు పైగా ఈూఫీూ సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. కానీ ప్రభుత్వం మీ పీఎఫ్ ఖాతాలో వడ్డీగా ఎంత జమ చేస్తుందో మీకు తెలుసా? మీరు దానిని చాలా సులభంగా లెక్కించవచ్చు. మీ ఈూఫీూ ఖాతాలో రూ.1 లక్ష, రూ.5 లక్షలు లేదా రూ.10 లక్షలు ఉంటే మీకు ఎంత వడ్డీ లభిస్తుందో లెక్కిద్దాం. ఈూఫీూలో వడ్డీ నెలవారీగా లెక్కిస్తారు. కానీ అది సంవత్సరం చివరిలో పీఎఫ్ ఖాతాలో జమ చేస్తారు. పీఎఫ్ ఖాతాలో వడ్డీ జమ అయిన తర్వాత అది అసలు మొత్తంగా మారుతుంది. మరుసటి సంవత్సరం వడ్డీ కూడా లభిస్తుంది. పీఎఫ్ ఖాతాలో బ్యాలెన్స్ ఎక్కువగా ఉండి, కాలపరిమితి ఎక్కువగా ఉంటే ప్రయోజనం అంత ఎక్కువగా ఉంటుంది. ఈ కారణంగా పీఎఫ్ సురక్షితమైన, బలమైన దీర్ఘకాలిక పొదుపుగా పరిగణిస్తారు.

**పీఎఫ్ పై 8.25% వడ్డీ:**

మార్చి 31, 2026 నాటికి ఎవరికైనా వారి పీఎఫ్ ఖాతాలో రూ. 1 లక్ష ఉంటే వారికి 8.25% వడ్డీ రేటుతో రూ. 8,250 వడ్డీ లభిస్తుంది. అంటే ఏప్రిల్ 1, 2026 నాటికి వారి పీఎఫ్ ఖాతాలోని మొత్తం మొత్తం రూ. 1,08,250కి పెరుగుతుంది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఈ మొత్తంపై వడ్డీ మళ్లీ పెరుగుతుంది. అంటే కస్టమర్ చక్రవడ్డీ నుండి ప్రయోజనం పొందుతారు. మరోవైపు వారి పీఎఫ్ ఖాతాలో రూ. 5 లక్షలు జమ చేస్తే వారికి 8.25% వార్షిక వడ్డీ రేటుతో అదనంగా రూ. 41,250 అందుతుంది. దీని అర్థం వారు సంవత్సరానికి సుమారు రూ. 41,250 వడ్డీని పొందుతారు. అయితే నెలవారీ నడుస్తున్న బ్యాలెన్స్‌పై వడ్డీని లెక్కిస్తుందని గమనించడం ముఖ్యం. అందుకే మీరు సంవత్సరం మధ్యలో డబ్బును ఉపసంహరించుకుంటే లేదా జమ చేస్తే, వడ్డీ తదనుగుణంగా మారుతుంది. మార్చి 31, 2026 నాటికి ఎవరైనా తమ పీఎఫ్ ఖాతాలో రూ.10 లక్షలు జమ చేసి ఉంటే ఆ డిపాజిట్ పై వడ్డీ ప్రస్తుత 8.25% వార్షిక వడ్డీ రేటు ప్రకారం రూ.82,500 అవుతుంది. అంటే వచ్చే ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుండి పీఎఫ్ ఖాతాలో బ్యాలెన్స్ రూ.10,82,500కి పెరుగుతుంది. ఈ పెరిగిన మొత్తానికి వచ్చే ఏడాది వడ్డీ చెల్లిస్తారు. అయితే వార్షిక ఉద్యోగి సహకారం రూ.2.5 లక్షలు దాటితే అదనపు మొత్తంపై వచ్చే వడ్డీపై పన్ను విధించవచ్చు.




# భారతదేశంలో పెరుగుతున్న బిలియనీర్లు.. దేశంలో ఎంత మంది ఉన్నారో తెలుసా..?



టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంపెనీలు గత సంవత్సరంలో అత్యధిక సంపదను సృష్టించాయి. ఎలోన్ మస్క్ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా కొనసాగుతున్నారు. అతని సంపద 89% పెరిగి ₹792 బిలియన్లకు చేరుకుంది. జెఫ్ బెజోస్ ₹1 బిలియన్‌తో రెండవ స్థానంలో.. ఈ సంవత్సరం భారతదేశంలో 24 మంది కొత్త బిలియనీర్లు చేరారు. హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్ 2026 ప్రకారం.. భారతదేశంలో ఇప్పుడు 308 మంది బిలియనీర్లు ఉన్నారు. ఈ విషయంలో భారతదేశం ప్రపంచంలో చైనా, అమెరికా తర్వాత మూడవ స్థానంలో ఉంది. మొదటిసారిగా ప్రపంచవ్యాప్తంగా బిలియనీర్ల సంఖ్య 4,000 దాటింది. ఇప్పుడు 4,020 మంది బిలియనీర్లు ఉన్నారు. గత సంవత్సరం కంటే 578 మంది పెరుగుదల. ఆ నివేదిక ప్రకారం.. చైనాలో 1,110 మంది బిలియనీర్లు ఉండగా, అమెరికాలో 1,000 మంది ఉన్నారు. 308 మంది బిలియనీర్లతో భారతదేశం మూడవ స్థానంలో ఉంది. జర్మనీ, యునైటెడ్ కింగ్‌డమ్, స్విట్జర్లాండ్ వంటి దేశాలను అధిగమించింది. ఈ సంవత్సరం భారతదేశం 24 మంది కొత్త బిలియనీర్లను చేర్చుకుంది. 57 మంది కొత్త వ్యక్తులు మొదటిసారి జాబితాలో చేరారు. ఇది ఆరోగ్య సంరక్షణ, పారిశ్రామిక ఉత్పత్తులు, వినియోగ వస్తువులు వంటి రంగాలలో భారతదేశంలో వేగవంతమైన సంపద సృష్టిని సూచిస్తుంది.

**ఇది భారతీయ బిలియనీర్ల మొత్తం సంపద:**

ఆ నివేదిక ప్రకారం, భారతీయ బిలియనీర్ల మొత్తం సంపద రూ.112.6 ట్రిలియన్లకు పెరిగింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే దాదాపు 10% పెరుగుదల. ముఖేష్ అంబానీ భారతదేశంలో అత్యంత ధనవంతుడు, ఆసియాలో అత్యంత ధనవంతుడు. అతని సంపద రూ.9.8 ట్రిలియన్లు. గత సంవత్సరంతో పోలిస్తే 9% పెరుగుదల. గౌతమ్ అదానీ భారతదేశంలో రెండవ అత్యంత ధనవంతుడు. అయినప్పటికీ అతని సంపద 14% తగ్గి, ఇప్పుడు రూ.7.5 ట్రిలియన్లకు చేరుకుంది.

**దేశంలోనే అత్యంత ధనవంతురాలైన మహిళ:**

రోష్ని నాదర్ మల్హోత్రా రూ.3.2 ట్రిలియన్ల (ఖూ₹1.2 ట్రిలియన్) నికర విలువతో మూడవ స్థానంలో నిలిచారు. భారతదేశంలోని టాప్ 10 ధనవంతులలో ఆమె ఏకైక మహిళ. సైరస్ ఎస్. పూనావాలా నాల్గవ స్థానానికి ఎగబాకారు. ఆయన సంపద 44% పెరిగి రూ.3 ట్రిలియన్లకు (ఖూ₹1.2 ట్రిలియన్) చేరుకుంది. ఈ సంవత్సరం ఆయన అత్యధికంగా లాభపడ్డారు. భారతదేశంలోని టాప్ 10 బిలియనీర్లలో కుమార్ మంగళం బిర్లా, దిలీప్ సంఘ్వి, అజీమ్ ప్రేమ్‌జీ, నీరజ్ బజాజ్, అశోక్ పి. హిందూజా మరియు రాధాకిషన్ దమాని కూడా ఉన్నారు.

**ఈ నగరంలో అత్యధిక బిలియనీర్లు ఉన్నారు:**

ఇంకా ముంబై భారతదేశంలో అతిపెద్ద బిలియనీర్ల నగరంగా కొనసాగుతోంది. 95 మంది బిలియనీర్లకు నిలయంగా ఉన్న ముంబై ప్రపంచంలో అత్యధిక బిలియనీర్లు ఉన్న నగరాల జాబితాలో ఆరవ స్థానంలో ఉంది. దీని తర్వాత న్యూయార్క్, షెన్‌జెన్, షాంఘై, బీజింగ్ మరియు లండన్ ఉన్నాయి. 146 మంది బిలియనీర్లతో న్యూయార్క్ అత్యధిక సంఖ్యలో బిలియనీర్లను కలిగి ఉన్న నగరం. తరువాత షెన్‌జెన్ (132), షాంఘై (120) ఉన్నాయి.

**ఈ రంగాలు ఎక్కువ డబ్బు సంపాదించాయి:**

ఆ నివేదిక ప్రకారం, టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంపెనీలు గత సంవత్సరంలో అత్యధిక సంపదను సృష్టించాయి. ఎలోన్ మస్క్ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా కొనసాగుతున్నారు. అతని సంపద 89% పెరిగి ₹792 బిలియన్లకు చేరుకుంది. జెఫ్ బెజోస్ ₹1 బిలియన్‌తో రెండవ స్థానంలో ఉన్నాడు. ఆల్ఫాబెట్ సహ వ్యవస్థాపకుడు లారీ పేజ్ ₹271 బిలియన్లతో మూడవ స్థానంలో ఉన్నాడు.

# రాయల్ ఎన్ఫీల్డ్ ప్రియులకు శుభవార్త.. ఈ నెలలో మరో పవర్‌ఫుల్ బైక్..!

ఈ మోటార్ సైకిల్ లో 43ఎఎ టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్కులు ఉన్నాయి. ఇవి 140ఎఎ వీల్ ట్రావెల్ ను అందిస్తాయి. వెనుక భాగంలో 150ఎఎ మోనో-షాక్ సస్పెన్షన్ కూడా ఉంది. ముందు భాగంలో డ్యూయల్-పిస్టన్ కాలిపర్‌తో కూడిన 310ఎఎ వెంటిలేటెడ్..రాయల్ ఎన్ఫీల్డ్ 450ఎఎ లైనప్‌లో హిమాలయన్ 450, గెరిల్లా 450 ఉన్నాయి. గెరిల్లా 450 మొదట 2024లో ప్రారంభించింది. కంపెనీ ఇప్పుడు మోటార్‌సైకిల్ అప్‌డేట్ వెర్షన్‌ను దేశానికి తీసుకురావాలని యోచిస్తోంది. కంపెనీ ఈ మోటార్‌సైకిల్‌ను మార్చి 2026 చివరి నాటికి విడుదల చేయనుంది. మోటార్‌సైకిల్ ప్రారంభించిన తర్వాత ఇది మొదటి అప్‌డేట్ అవుతుంది. కొన్ని ముఖ్యమైన మార్పులను కలిగి ఉంటుందని భావిస్తున్నారు. ప్రస్తుతానికి రాయల్ ఎన్‌ఫీల్డ్ అప్‌డేట్ వివరాలు, రైడర్ అనుభవానికి తీసుకువచ్చే మార్పుల గురించి పెద్దగా వెల్లడించలేదు. బ్రాండ్ గత నమూనాను పరిశీలిస్తే, గేర్‌బాక్స్‌లో కొన్ని మార్పులు చేసే అవకాశం ఉంది. భారతదేశంలో హంటర్ 350 అప్‌డేట్ చేసిన వెర్షన్‌లో కూడా ఇలాంటి మార్పు కనిపించింది. ఈ మార్పులు ప్రధానంగా రైడర్ సౌకర్యం, మోటార్‌సైకిల్ నియంత్రణను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.



**కొత్త కలర్స్ ఆప్షన్:**

అదేవిధంగా కంపెనీ కొన్ని మార్పులు చేయవచ్చు. ఈ మార్పులు కొత్త రంగు ఎంపికలతో పాటు, దాని రూపాన్ని కూడా మెరుగుపరుస్తాయి. ప్రస్తుతం ఈ బైక్ బ్రావా బ్లూ, షాడో యాష్, పిక్స్ బ్రాంజ్, స్మోక్ సిల్వర్, ప్లేయా బ్లాక్, గోల్డ్ డిప్ రంగులలో లభిస్తుంది. రాయల్ ఎన్ఫీల్డ్ గెరిల్లా 450 రూ.2.56 లక్షల నుండి (ఎక్స్-షోరూమ్) ప్రారంభమవుతుంది. ఇది షెర్పా ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఇది హిమాలయన్ 450కి కూడా శక్తినిస్తుంది. ఈ 452cc, లిక్విడ్-కూల్డ్, సింగిల్-సిలిండర్ ఇంజిన్ 40 హార్స్‌పవర్, 40 చీఎ పీక్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది రైడ్-బై-వైర్ సిస్టమ్, రెండు రైడింగ్ మోడ్‌లతో ఆరు-స్పీడ్ గేర్‌బాక్స్‌తో జత చేసింది. ఈ మోటార్ సైకిల్ లో 43m m టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్కులు ఉన్నాయి. ఇవి 140ఎఎ వీల్ ట్రావెల్ ను అందిస్తాయి. వెనుక భాగంలో 150ఎఎ మోనో-షాక్ సస్పెన్షన్ కూడా ఉంది. ముందు భాగంలో డ్యూయల్-పిస్టన్ కాలిపర్‌తో కూడిన 310ఎఎ వెంటిలేటెడ్ డిస్క్ బ్రేక్, వెనుక భాగంలో 270ఎఎ సింగిల్-పిస్టన్ డిస్క్ బ్రేక్ బ్రేకింగ్‌ను నిర్వహిస్తాయి. భద్రత కోసం డ్యూయల్-ఛానల్ ాూదీూ కూడా చేర్చింది. బైక్ 17-అంగుళాల చక్రాలపై నడుస్తుంది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com